సంకేతాలు-సాంకేతికాలు

1. పదార్థాలు సూక్ష్మాతి సూక్ష్మమైన, విభజింపడానికి వీలుకానీ వాటితో ఏర్పడుతాయి వీటినేమంటారు?

జ. పరమాణువులు

2. గంధకం పొడిని ఏ ద్రవంలో పోస్తే అవి కనిపించనంత చిన్న రేణువులుగా విడిపోయి కరుగుతాయి?

జ. కార్బన్ డై సల్ఫైడ్

3. కొన్ని పరమాణువుల కలయికతో ఏర్పడేవి?

జ. అణువులు

4. సజాతి పరమాణువులతో ఏర్పడిన అణువులు ఉన్న పదార్థాలు?

జ. మూలకాలు

5. విజాతి పరమాణువులతో ఏర్పడిన అణువులను కలిగిన పదార్థాలు?

జ. సమ్మేళనాలు

6. ప్రస్తుతం కనుగొన్న మూలకాల సంఖ్య?

జ. 118

7. సహజసిద్ధంగా లభించే మూలకాలు?

జ. 92

8. ఘన స్థితిలోని మూలకాలకు ఉదాహరణ?

జ. Na, K, సల్ఫర్, భాస్వరం, ఇనుము, కర్బనం

9. ద్రవస్థితిలోని మూలకాలకు ఉదాహరణ?

జ. పాదరసం, బ్రోమిన్

10. హైడ్రోజన్, హీలియం, ఆక్సిజన్, నైట్రోజన్ మొదలైనవి ఏ స్థితి మూలకాలు?

జ. వాయుస్థితి మూలకాలు

11. ద్రవపదార్థంగా ఉన్న లోహానికి ఉదాహరణ?

జ. పాదరసం

12. విద్యుత్ వాహకత కల్గిన అలోహం?

జ. గ్రాఫైట్

13. పెన్సిల్‌లోని నల్లని భాగం(గ్రాఫైట్) ఏ పరమాణువుల కలయికతో ఏర్పడుతుంది?

జ. కార్బన్ పరమాణువులు

14. ఘనస్థితిలో ఉన్న సమ్మేళన పదార్థాలు?

జ. సోడియం క్లోరైడ్, కాపర్ సల్ఫేట్

15. నీరు, కార్బన్ టెట్రాక్లోరైడ్, ఆల్కహాల్ వేటికి ఉదాహరణ?

జ. ద్రవ స్థితిలోని సమ్మేళనాలు

16. హైడ్రోజన్ సల్ఫైడ్, ఏ సమ్మేళనం?

జ. వాయుస్థితి సమ్మేళనం

17. మూలకాలు లేదా సమ్మేళనాలు కలవడం ద్వారా ఏర్పడే పదార్థాలు?

జ. మిశ్రమ పదార్థాలు

18. ఏ పదార్థాల్లో అణుఘటకాలు మూలకాల లక్షణాలతో పోల్చితే పూర్తి భిన్నంగా ఉంటాయి?

జ. సమ్మేళనాలు

19. ఏ పదార్థాల అనుఘటకాలు వాటి సహజ సిద్ధమైన లక్షణాలను కలిగి ఉంటాయి?

జ. మిశ్రమ పదార్థాలు

20. రెండు లేదా అంతకంటే ఎక్కువ అనుఘటకాలు కలిగి తమ సహజ ధర్మాలను కోల్పోని పదార్థాలు?

జ. మిశ్రమ పదార్థాలు

21. పదార్థాల్లోని పరమాణువులకు సంకేతాలను సూచించిన శాస్త్రవేత్త?

జ. బెర్జీలియస్(స్వీడన్)

22. ఓ మూలకం పరమాణువును సులభంగా చూచించడానికి రాసే గుర్తు?

జ. సంకేతం

23. ఏదైనా సంకేతం దేన్ని తెలియజేస్తుంది?

జ. ఓ మూలకం పేరు, ఆ పదార్థం పరమాణువును తెలుపుతుంది?

24. ఫ్లోరిన్ మూలకం సంకేతం?

జ. F

25. Pt సంకేతంగా కలిగిన పరమాణువు మూలకం?

జ. ప్లాటినం

26. మెర్క్యూరీ మూలకం లాటిన్ పేరు?

జ. హైడ్రార్జిరం

27. స్టాన్నమ్ లాటిన్ పేరు కలిగిన మూలకం?

జ. టిన్ (తగరం)

28. టంగ్‌స్టన్ లాటిన్ నామం వోల్ఫం అయితే దాని సంకేతం?

జ. W

29. Ag సంకేతంగా కలిగిన మూలకం?

జ. సిల్వర్

30. పొటాషియం సంకేతం 'K' అయితే దాని లాటిన్ పేరు?

జ. కాలియం

31. స్టిబియం (Sb) లాటిన్ నామం కలిగిన మూలక పదార్థం?

జ. ఆంటిమొని

32. పరమాణువులు సంయోగం చెంది అణువులను ఏర్పరుస్తాయి. అణువులను సూచించే గుర్తులు?

జ. సాంకేతికాలు

33. నీటి అణువు సాంకేతికం?

జ. H_2O

34. నీటి అణువు పరమాణు భారం?

జ. 18

35. సోడియం సల్ఫేట్ సాంకేతికం?

జ. $Na_2 SO_4$

36. ఓ మూలకపు పరమాణువు ఎన్ని పరమాణువులతో సంయోగం చెందగలదో ఆ సామర్థ్యం?

జ. సంయోజనీయత లేదా వేలన్సీ

37. అతి తక్కువ సంయోగ సామర్థ్యం కలిగిన పరమాణువు?

జ. హైడ్రోజన్

38. అల్యూమినియం సంయోజనీయత?

జ. మూడు

39. కర్బనం సంయోజనీయత?

జ. 4

40. బైకార్బనేట్ (HNO_3) సంయోజనీయత?

జ. 1

41. ఫాస్ఫేట్ సంయోజనీయత?

జ. 3

42. ఉతికే సోడా రసాయన సాంకేతికం?

జ. $Na_2 CO_3$

43. ఓ పరమాణువు/ పరమాణు సమూహం ఎలక్ట్రాన్‌లను కోల్పోయినపుడు, పొందినప్పుడు ఏర్పడే దాన్ని ఏమంటారు?

జ. రాడికల్ లేదా అయాన్

44. మెగ్నీషియం పరమాణువు నుంచి రెండు ఎలక్ట్రాన్‌లను కోల్పోయినప్పుడు దాని అయాన్‌ను ఏ విధంగా సూచిస్తారు?

జ. Mg^{2+}

45. ఆక్సిజన్ పరమాణువు రాడికల్ దేన్ని తెలియ జేస్తుంది?

జ. O^{2-} అంటే రెండు ఎలక్ట్రాన్‌లను కోల్పోయినది

46. ధనాత్మక/రుణాత్మక ఆవేశం కలిగిన వివిధ మూలకాల పరమాణువు సమూహాన్ని ఏమంటారు?

జ. సంక్షిష్ట ప్రాతిపదిక

47. SO_4^{2-}, CO_3^{2-}, PO_4^{3-} అనేవి ?

జ. రుణాత్మక సంక్లిష్ట ప్రాతిపదికలు

48. ప్లాటినం, సిలికాన్, లెడ్, టిన్, రాడికల్‌ల సంయోజకత?

జ. 4

49. క్రిస్ క్రాస్ పద్ధతిలో పదార్థాల సాంకేతికాలను వేటి ఆధారంగా రాస్తారు?

జ. సంయోజకతలు

50. అల్యూమినియం క్లోరైడ్ సాంకేతికం?

జ. $Al\ Cl_3$

51. సిలికాన్ ఆక్సైడ్ ఫార్ములా?

జ. $Si\ O_2$

52. అమ్మోనియం పాస్ఫేట్ ఫార్ములా?

జ. $(NH_4)_3\ PO_4$

53. SiO_2 అణు భారం?

జ. 60

Sol: Si = 28 = 28

O_2 = 16×2 = 32

40

54. అణువులో ఉన్న మూలకాల భారనిష్పత్తిని దేనితో పొందొచ్చు?

జ. ఫార్ములా నుంచి

56. ఎలక్ట్రాన్‌లను పరమాణువు నుంచి కోల్పోవడం వల్ల ఏర్పడేది?

జ. క్షారప్రాతిపదిక

57. గ్రాము అణుభారం అంటే?

జ. అణువుల అణుభారం గ్రాముల్లో సూచించడం

58. ద్రవ్యరాశిని నాశనం చేయడం గాని, సృష్టించడం గాని సాధ్యం కాదని తెలిపే నియమం?

జ. ద్రవ్య నిత్యత్వ నియమం

59. $CaCO_3$ అణుభారం?

జ. 100

60. డైక్రోమేట్ అయాన్‌ల ఫార్ములా?

జ. $Cr_2O_7^{2-}$

61. పాస్ఫేట్ అయాన్ ఫార్ములా?

జ. PO_4^{3-}